తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం

17 డిసెంబర్ 2025



Follow :





# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థుల ప్రభంజనం

- హ్యాండ్ బాల్ జాతీయ స్థాయిలో ఒకరు, రాష్ట్రస్థాయిలో నలుగురు విద్యార్థులు ఎంపిక
- అభినందించిన ప్రిన్సిపాల్ రమాదేవి ఉపాధ్యాయ సిబ్బంది పిఈటి,పిడిలు



**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లో కూడా తన సత్తా ఏమిటో నిరూపిస్తున్నారు.గత నెల 26 న హైదరాబాద్ జింఖానా గ్రౌండ్ లో జరిగిన హ్యాండ్ బాల్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 స్టేట్ లెవెల్ సెలక్షన్ లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల అనంతగిరిపల్లి వికారాబాద్ జిల్లాలోని నలుగురు విద్యార్థులు పి రాహుల్ ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం, ఎం శ్రీనివాస్ ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరం ఏ సత్యనారాయణ ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం శ్రీకాంత్ పదవ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటి ఎంపిక కావడం జరిగింది . అదేవిధంగా రాహుల్ ఎంపీ సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఈనెల 12. 13వ తేదీల్లో మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఎంపికలో తన ప్రతిభను చాటి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది ఇట్టి విద్యార్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక కావాలని కోరుతూ పాఠశాల ప్రిన్సిపల్ డి రమాదేవి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంలో చదివే కాకుండా ఆటలు కూడా అవసరమని, ఆటపాటలలో కూడా తన ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించి నట్లయితే అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చు అని, ఈ ఆటల ద్వారా మానసిక శారీరక ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత పెరుగు తుందని శారీరక దారుఢ్యం పెరుగుతుందని ఆరోగ్యంగా ఉండగలరని అన్నారు.

ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని మరికొంతమంది జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంపికలకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచిస్తూ పీటి పీడీలను కూడా విద్యార్థు లను సిద్ధం చేయాలని ఆదేశించారు వారికి కావాల్సిన వనరులను అన్నింటిని కల్పించడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఇక్కడ ఉన్నటు వంటి వనరులను ఉపయోగించుకుంటూ ఇంకా అవసరమైతే అధికారులతో మాట్లాడి ఇంకా కావాల్సిన వనరులను ఏర్పాటు చేస్తానని తెలియజేయడం జరిగింది ఉపాధ్యాయులు పిఈటి భాగ్య పిడి భాను తోటి విద్యార్థులు వీరిని అభినందించడం జరిగింది.



## ఆశ్రయ్ ఆకృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**నవాబుపేట్,డిసెంబర్, 16(జనం సాక్షి)**

నవాబుపేట మండల పరిధిలోని మీ నపల్లి కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశ్రయ ఆకృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు పాఠశాలకు వెళ్లడ నికి ప్రతి విద్యార్థులకు ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ప్రతి ఒక విద్యార్థిని వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన సదుపాయాలను ఏర్పాటుచేసి మెడిసిన్ అందజేశారు. ప్రతి పాఠశాలలో చదువుకుని విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా సమాజంలో ఉన్నటువంటి ప్రతి మనుషుల కు అతి ముఖ్యమైనవి చూడటానికి కళ్ళు, వినటానికి చెవులు ఈ రెండు బాగా ఉన్నట్లయితే విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు కావాలంటే ఇవి రెండు ముఖ్యమైనవి కాబట్టి వాటిని దృష్టిలో ఉంచుకొని ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వారికి కావలసిన కళ్ళు కనిపివ్వడానికి అద్దాలు, చెవులు వినబడని వారికి కావలసిన వస్తువులు యొక్క ఆశ్రమం వారు అందించాలని ఆయన అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ ఆధ్వర్యంలో ఉచితే వైద్య ఏర్పాటు చేసి విద్యార్థులకు కావలసిన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ ప్రతీక్కన్ను,డాక్టర్ రూప, ఆడియో డాక్టర్ నరేష్, 96 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఉమాదేవి, అనుప్రియ, లక్ష్మి మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరత్నం,ముస్తఫా, వెంకటయ్య,మల్లేశం, శ్రీలత పాల్గొన్నారు.



# డిలిమిటేషన్ నిర్ణయాలను పునః సమీక్షించాలి

**కళ్లెం నవజీవన్ రెడ్డి**

**హయత్ నగర్, డిసెంబర్ 16 (జనం సాక్షి)**

డిలిమిటేషన్ అంశంపై నిర్వహించిన జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం అనంతరం హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజా భిప్రాయం పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేపడుతున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. హయత్‌నగర్ డివిజన్‌ను రెండుగా విభజించినప్పుడు, ఏర్పడిన రెండు డివిజన్లలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండే విధంగా విభజించాల్సి ఉండగా, అది పాటించలేదని వారు ఆరోపించారు. ఓట్ల అసమతుల్యత వల్ల ప్రజాప్రాతినిధ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని వారు అన్నారు. హయత్‌నగర్ పాత గ్రామం, కుమ్మరి కుంట తో పాటు పరిసర కాలనీలను విభజించడం వల్ల స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన హయత్ బక్షి బేగం మస్జీద్‌ను హయత్‌నగర్‌కు సంబంధం లేకుండా హైకోర్ట్ కాలనీ డివిజన్‌లో కలిపారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హయత్‌నగర్ అనే పేరు హయత్ బక్షి బేగం పేరుతోనే ఏర్పడిందని, అలాంటి చారిత్రక, ధార్మిక ప్రాధాన్యత కలిగిన మస్జీద్‌ను వేరే డివిజన్‌కు కలపడం సరికాదని వారు స్పష్టం





చేశారు. మస్జీద్‌లు, దేవాలయాలు వంటి ప్రార్థనా స్థలాలు ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉంటాయని, వాటిని రాజకీయ ప్రయోజనాల కోసం విభజించడం సరికాదన్నారు. కాలనీల భౌగోళిక పరిస్థితులు, ప్రజల అవసరాలు, పరిపాలనా సౌలభ్యాలను దృష్టిలో ఉంచుకుని డిలిమిటేషన్ నిర్ణయాలను వెంటనే పునఃసమీక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## నూతన భూగర్భ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనిలో నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీవాసులకు శాశ్వత పరిష్కారం అందించేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని వారు తెలిపారు. భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పూర్తయితే మురుగునీటి సమస్య పూర్తిగా తొలగి, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని వారు అన్నారు. అభివృద్ధి పనుల అమలులో నాణ్యతకు పెద్దపీట వేస్తూ, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు వారు ఆదేశాలు ఇచ్చామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పవన్ కుమార్ శర్మ, అనిల్ కుమార్, శివ, నరసింహ, కోటయ్య, బుచ్చిరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసిన పోలేపల్లి బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పుర్ర రాఘవేందర్ యాదవ్

**బొంరాస్ పేట/దుద్యాల్, డిసెంబర్ 16(జనం సాక్షి):**

దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన పుర్ర రాఘవేందర్ యాదవ్ తనకు ఎన్నికల అధికారి తప్పిదం వల్ల అన్యాయం జరిగిందని మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు పిర్యాదు చేశారు.పొలింగ్ రోజు ఓటర్లకు స్వస్తిక్ గుర్తు కాకుండా ఇంకుప్యాడ్ ఉంచడంతో ఓటర్లు వేలిముద్రలు నాకు కేటాయించిన కత్తెర గుర్తుకు వేయడం జరిగిందని,ఆ ఓట్లు అధికారులు లెక్కించకపొవడంతో తనకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. కత్తెర గుర్తుపై వేలిముద్రలతో వేసిన ఓట్లను పరిగణనలోకి తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

# హెూమీబాబా బాల వైజ్ఞానిక పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య హవా




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** భారత అనుశాస్త్ర పితామహుడు డాక్టర్ హెూమీబాబా జ్ఞాపకార్థం నిర్వహించిన వైజ్ఞానిక పోటీ పరీక్షలలో శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరచడం జరిగింది. ఈ మేరకు వెలువడిన ఫలితాలను పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపల్ కె. వాణి ప్రసాద్ మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ భారతదేశాన్ని అణుశక్తి రంగంలో అద్భుత ప్రగతి పథంలో నడిపించడమే కాకుండా ప్రస్తుత ప్రపంచ అగ్రదేశాల సరసన నిలబడడానికి పునాది వేసిన మహనీయుడని కొనియాడారు. ఆ గొప్ప శాస్త్రవేత్త జ్ఞాపకార్థం నిర్వహించిన బాల వైజ్ఞానిక పోటీ పరీక్షలు 2025-2026 లో శేరిలింగంపల్లి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఉత్తమ గణాంకాలను నమోదు చేయడం జరిగిందన్నారు. ఇవి భాగంలో మొత్తం పదిమంది విద్యార్థులు పోటీలలో పాల్గొనగా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మెడల్స్ అందుకోవడం గొప్ప విషయంగా అభివర్ణించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారిలో కే హరీష్ రెడ్డి, ఆరవ తరగతి నుండి లెవెల్ - 2 పరీక్షకు ఎంపిక కావడం తమ పాఠశాలకు గర్వకారణంగా ఆమె పేర్కొన్నారు. పాఠశాలలో అత్యుత్తమ బోధనతోపాటు ఇతర అంశాలపట్ల కూడా అంతే నిబద్ధతతో తాము కృషి చేయడం జరుగుతుందని, ఇది పాఠశాల ఉపాధ్యాయుల సమిష్టి కృషికి నిదర్శనంగా భావించవచ్చన్నారు. లెవెల్ - 2 కు ఎంపికైన హనీష్ రెడ్డిని పాఠశాలల ఏజిఎమ్ పి. శివరామకృష్ణ, ఆర్ ఐ హరికృష్ణ, జోనల్ కోఆర్డినేటర్ పి. వెంకట శివ, డీన్ రాజేష్, ఇన్చార్జులు సంతోష్, సృజన, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేవర యంజాల్ సెయింట్ మేరీస్
# హై స్కూల్ విద్యార్థుల కరాటే ప్రతిభ

**శామీర్ పేట్, డిసెంబర్ 16(జనం సాక్షి) :** సెయింట్ మేరీస్ హై స్కూల్ దేవరాయంజల్‌కు చెందిన విద్యార్థులు కరాటేలో విశేష విజయాన్ని సాధించారు. స్కైలైన్ షోటోకాన్ స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులు 5వ అంతర్జాతీయ హుయాన్ చుంగ్ ఇండియా - జాతీయ స్థాయి కుంగ్-ఫూ- కరాటే ఓపెన్ ఛాంపి యన్‌షిప్ 2025-26లో పాల్గొని పతకాలు సాధించారు.ఈ పోటీ డిసెంబర్ 14 న నిర్వ హించిన కాటా ఈవెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకున్నారు. వారి క్రమశిక్షణ, అంకితభావం, కఠిన శ్రమ ఈ విజయానికి కారణమయ్యాయి. ఈ సందర్భంగా సెయింట్ మేరీస్ హై స్కూల్ డైరెక్టర్ నీరజ, కారస్పాండెంట్ మైకేల్ విద్యార్థు లను అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ప్రోత్సహించారు. కరాటే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం మరియు మానసిక బలాన్ని పెంపొందిస్తుందని వారు పేర్కొన్నారు.

## డివిజన్ల పునర్విభజన లోపాల సవరణకు ఎమ్మెల్యే డిమాండ్

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,డిసెంబర్16(జనంసాక్షి)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో చేపట్టిన డివిజన్ల పునర్వ్యవస్థీకరణలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని తక్షణమే సరిదిద్దాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం ఎమ్మెల్యే, కార్పొరేటర్లను సంప్రదించ కుండా అయోమయంగా డివిజన్లు ఏర్పాటు చేశారని ఆయన కౌన్సిల్ సమావేశంలో వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో డివిజన్ల సరిహద్దులు అసమపద్ధంగా ఏర్పాటు కావడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతు న్నాయని ఆయన అన్నారు.మైలార్దేవురుపల్లి డివిజన్‌లో సుమారు 80 వేల ఓట్లు ఉన్నప్పటికీ రెండు డివిజన్లుగా ఏర్పాటు చేయడం సమంజసం కాదని,అలాగే నార్సింగ్ మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా, మణికొండలో 60 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని రెండు డివిజన్లకే పరిమితం చేశారని విమర్శించారు. జల్‌పల్లి మున్సిపాలిటీకి మూడు డివిజన్లు కేటాయించి, సమాన జనాభా ఉన్న శంషాబాద్‌కు రెండు డివిజన్లే ఏర్పాటు చేయడంపై అభ్యంతరం తెలిపారు. ఈ అసమతుల్య విభజనను పునఃసమీక్షించి, స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధుల సూచనలతో హేతుబద్ధంగా డివిజన్లను పునర్విభజించాలని ఆయన కోరారు.



## స్పీకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పట్లూర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం

**మర్పల్లి డిసెంబర్ 16 జనంసాక్షి :** మండల పరిధిలోని పట్లూర్ గ్రామ సర్పం చ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలకు ఎల్లవేళ లా అందుబాటులో ఉండి వాళ్ల సమస్య లను పరిష్కరించే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరా బాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సేవ చేయాలని సూచించారు. గ్రామంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేపడితే ప్రజల్లో మరింత విశ్వాసం ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో పట్లూర్ సర్పంచ్ పరశురాం, ఉప సర్పంచ్ మహమ్మద్ అఖిల్, మాజీ ఎంపీటీసీ మురంగాపల్లి సురేష్, చాట్ల రాకేష్, నాప్పరి రాజు,నందు ప్రకాష్, పృథ్వీరాజ్, షౌకత్, మురళి సెట్, నూతనంగా ఎన్నికైన వాడు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

శామీర్ పేట, డిసెంబర్ 16( జనంసాక్షి)
శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద కరీంనగర్ కు చెందిన పేరం వేణు గోపాల్ రెడ్డి-మల్లేశ్వరి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతి నిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## పేకాట ఆడుతున్న వారిపై నార్సింగి
# పోలీసుల దాడి - 13 మంది అరెస్ట్

**రాజేంద్రనగర్,డిసెంబర్16(జనంసాక్షి) :** నార్సింగి పరిధిలోని పప్పులగూడ గ్రామం, ప్రెస్టీజ్ హై ఫీల్డ్స్ వద్ద అక్రమంగా పేకాట ఆడుతున్న వారిపై నార్సింగి పోలీసులు దాడి చేశారు. 15-12-2025 సాయంత్రం 7:30 గంటల సమయంలో అందిన నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మధ్యవర్తులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ 13 మంది వ్యక్తులుపల్లె మహేందర్ గౌడ్, వంగేటి లక్ష్మా రెడ్డి, కొండకళ్ల జంగా రెడ్డి, నవారి ప్రతాప్ రెడ్డి, గూడ శ్రీనివాస్ రెడ్డి, (6) కుమ్మరి యాదగిరి, మంగళారం నరేందర్ గౌడ్, పల్య లచ్చిరామ్, మస్కురి వెంకటేష్, కోస్గి సందీప్ గౌడ్, బనూరి భూపాల్ రెడ్డి, ముత్తం అజయ్ కుమార్, కొత్వాల్ వినోద్‌గాలు డబ్బులు పందెంగా పెట్టి 13 కార్డుల ఆట ఆడుతున్నట్టు గుర్తించారు. విచారణలో వారు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో జూదం ఆడుతున్నట్టు ఒప్పుకున్నారు.పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో నిర్వహించిన పంచనామాలో మొత్తం రూ. 2,27,140 నగదు, 4 ఉపయోగించిన కార్డుల సెట్లు, 6 ఉపయోగించని కార్డుల సెట్లు, 13 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులందరినీ నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు చేపట్టారు. అక్రమ జూదం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నార్సింగి పోలీసులు హెచ్చరించారు.

## జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్‌లో డివిజన్లపై ఆబ్జెక్షన్ పిటిషన్



**రాజేంద్రనగర్,డిసెంబర్16(జనంసాక్షి) :** జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్ లో నూతన డివిజన్ల పై అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్ నాయకులు. మంగళవారం కార్యాలయంలో జి. కౌన్సిలర్లు జి. శివారెడ్డి, జి. సునీత గణేష్ కుమార్, ఆర్. విశ్వనాథ్, ఆర్. సునీల్‌లు ఆబ్జెక్షన్ పిటిషన్ సమర్పించారు. గండిపేట కౌండిట్ నాలా ఆధారంగా కొకపేట్-గండిపేటలను విభజించడం వల్ల రెండు గ్రామాల అస్తిత్వం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. న్యాయం జరగాలంటే శంకర్పల్లి రోడ్డును ఆధారంగా తీసుకుని విభజన చేయాలని కోరారు.

# దైవ సేవకులకు....పాస్టర్లు.

- క్రైస్తవులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు.
- లీడర్ ఏసు దాస్, సంఘ పెద్దలు టి పాల్.
- క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన డిఎస్ కోట్రికా జనార్దన్.
- మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక జనార్ధన్.



**తాండూరు డిసెంబర్ 16(జనంసాక్షి)** ఈనెల 25న జరుగనున్న క్రిస్టమస్ పండుగ ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదినాన్ని పురస్కరించుకొని పాస్టర్ల కుటుంబాలకు బిఎస్ జనార్ధన్ క్రిస్టమస్ కానుక అందజేశారు. తాండూరు పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లో లీడర్ ఏసు దాస్, సంఘ పెద్దలు టి పాల్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన కూటమిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక జనార్ధన్ హాజరయ్యారు. అనంతరం మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమం మరియు పాటలు, ప్రార్ధనలు నిర్వహించారు. పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చితో పాటు గ్రామాల పరిధిలో సేవలందిస్తున్న పాస్టర్ల కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను కానుకలుగా అందజేశారు. అనంతరం తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లే లీడర్ ఏసుదాస్, మాట్లాడుతూ ప్రతి సంఘ సభ్యులు ఏసుక్రీస్తు ప్రభువు వారి పరిచర్యలో భాగస్వాములుగా ఉండి అనేక సంఘాలలో సేవలు అందిస్తున్న దైవ సేవకులకు తన వంతుగా క్రిస్టమస్ కానుకలను అందజేయడం జరిగిందన్నారు. అలాగే సంఘ పెద్దలు టి పాల్ దైవ సేవకుల కుటుంబ సభ్యులకు బ్లాంకెట్స్ ను కానుకలుగా అందజేశారని చెప్పారు. దేవుని పరిచర్యలో అంచలంచలుగా ఎదగాలని ఏసు క్రీస్తు ప్రభువు వారికి ప్రత్యేక ప్రార్థన చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డిఎస్ మాట్లాడుతూ ఈనెల 25న జరగనున్న క్రిస్టమస్ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో శాంతియుతంగా ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాస్టర్ల కుటుంబ సభ్యులకు క్రిస్టమస్ కానుకలను అందజేసిన లే లీడర్ ఏసుదాసు, సంఘ పెద్దలు టి పాల్ ను అభినందించారు. అలాగే తాండూరు డిస్టిక్ పరిధిలోని క్రైస్తవులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దైవ సేవకులు రెవ అబ్రహం,రెవ, పి భాస్కర్, రెవ సమృద్ధి, ప్రతాప్ సింగ్,అశోక్ రాజ్, సీనియర్ జర్నలిస్ట్ సైమన్, వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు, విశ్రాంత ఉద్యోగులు, సంఘ పెద్దలు,మహిళలు, యవనస్తులు, పాల్గొన్నారు.

# భీమ్ భరత్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన సర్పంచులు



**నవాబుపేట్, డిసెంబర్ 16.( జనం సాక్షి)** నవాబ్ పేట మండల పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా సర్పంచ్ పుల్ మామిడి గ్రామ సర్పంచ్‌గా దాన నర్సింలు, ఉప సర్పంచ్ గా నాగి రెడ్డి, తిమ్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రభాకర్, ఉప సర్పంచ్ గా మల్లేశం,యావాపూర్ గ్రామ సర్పంచ్ గా మంగలి శివ నీల లక్ష్మణ్, ఎల్లకొండ గ్రామ సర్పంచ్ గా కావాలి కొండల్ యాదవ్, నూతనంగా ఎన్నికైన సర్పంచులు వారి వారి గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను తన దృష్టికి తీసుకోవటం అయితే అధిష్టానం కు నుండి వచ్చే నిధులను తమ గ్రామాలకు సమకూర్చే విధంగా చేస్తానని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఆధీనంలో సర్పంచులు ఎన్నికైన వారందరూ గ్రామాలలోని స్థానికంగా ఉండి వారి సమస్యలు తీర్చాలని ఆయన పేర్కొన్నారు. వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించిన భీమ్ భరత్ మరియు వారి సతీమణి రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, నవాబ్ పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, ది బ్లాక్ అధ్యక్షుడు మధు రెడ్డి, మాజీ సర్పంచ్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, అంతి రెడ్డిగారి బుచ్చిరెడ్డి, పడమటి గోపాల్ రెడ్డి,తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# దోమల సమస్యపై జీహెచ్ఎంసీకి వినతి

**రాజేంద్రనగర్, డిసెంబర్16(జనంసాక్షి) :** ఇబ్రహీంబాగ్ సరస్సు పరిసరాల్లో తీవ్రమైన దోమల సమస్యపై సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధులు జీహెచ్ఎంసీ మణికొండ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నిల్వ నీరు, వాటర్ హైసింత్ పెరుగుదల, యాంటీ లార్వా చర్యల లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ తాత్కాలికంగా అదనపు దోమల నివారణ యంత్రాలు ఏర్పాటు చేసినట్లు, ఇబ్రహీంబాగ్ సరస్సు, కార్వాన్ నియోజకవర్గంలో డ్రోన్ ద్వారా యాంటీ లార్వా స్ప్రేయింగ్, వాటర్ హైసింత్ తొలగింపుకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, ధనరాజ్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, నరేందర్, కిరణ్, జయరాజు, మల్లేష్, శ్రీధర్ సుమనలిని, ప్రవీణ్ పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో గాయాల పాలైన బాలున్ని పరామర్శించిన కొప్పుల విఠల్ రెడ్డి



**హయత్ నగర్, డిసెంబర్ 16 (జనం సాక్షి) :** మనసురాబాద్ డివిజన్ లో వీధి కుక్కలు కరవడంతో గాయాలపాలు అయిన బాలున్ని చికిత్స తరువాత వీరన్నగుట్ట లోని అతని ఇంటికి వెళ్ళి పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన మన్సూరబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి, అత్తపురం రామచంద్ర రావు, పారంద నర్సింగ్ రావు కేకేఎల్ గౌడ్, డాక్టర్ నరసింహ, వెంకటరావు, శ్రీనివాస్, హరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలి కుటుంబానికి న్యాయం చెయ్యాలి




**హయత్ నగర్, డిసెంబర్ 16 (జనం సాక్షి)** : లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ కాలనీ నివాసి ఎస్ పి ఎస్ మెడికల్ కాలేజ్ (మహబూబ్ నగర్) లో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థిని యమసాని ఐశ్వర్య సోమవారం ఉదయం హయత్ నగర్ ఆర్టీసీ కాలనీకి ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసి చలించి, ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సతీమణి దేవిరెడ్డి కమలా సుధీర్ రెడ్డి, వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. అక్కడి నుండి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సంబంధిత ఎస్సై తో మాట్లాడి, సీఐ అందుబాటులో లేనందున వారితో ఫోన్లో మాట్లాడి, ఆక్సిడెంట్ కి కారణం అయిన వ్యక్తిపై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, కఠినమైన శిక్ష పడేలా చేసి బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ బి ఆర్ఎస్ అధ్యక్షులు చేన్నగోని శ్రీధర్ గౌడ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, సింగిరెడ్డి మల్లేశ్వర్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి కొత్త నాయకత్వం



**అల్వాల్, డిసెంబర్ 16 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘానికి అనుబంధంగా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి కొత్త నాయకత్వాన్ని నియమించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాసబత్తిని రాజేశం, ప్రధాన కార్యదర్శిగా చౌటి భూమేశ్వర్‌ను నియమిస్తూ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యవస్థాగత కార్యదర్శి శిరాందాస్ యాదగిరేందర్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. విశ్రాంతి పద్మశాలి ఉద్యోగులు పరస్పర సహకారంతో సమాజ సేవలో భాగస్వాములై, సమాజాభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిరందాస్ యాదగిరి పిలుపునిచ్చారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు నూతనంగా నియమితులైన బాసబత్తిని రాజేశం, చౌటి భూమేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమం, సమాజాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

# నారే గూడ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం..!!



**నవాబుపేట్, డిసెంబర్ 16 ( జనం సాక్షి)** నవాబుపేట్ మండల నారెగుడ గ్రామంలో గత పది సంవత్సరాలనుండి వీధి వీధిన ఎక్కడి గొంగడి అక్కడే వేసినట్లు కనిపిస్తుందని మంగళవారం గ్రామ యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామ యువజన సంఘాల నాయకులుస్థానిక సంస్థల ఎన్నికల్లో నారెగుడా గ్రామాన్ని ఆదర్శ గ్రామాన్ని చేయాలని ఉద్దేశంతో ఆరవ వార్డు అభ్యర్థిగా సర్దార్ సలీమా బేగం పై ముత్తన్న గారి శేఖర్ రెడ్డి 97 ఓట్ల మెజార్టీతో భారీ విజయం తో గెలుపొందిన అభ్యర్థి ముత్తన్న గారి శేఖర్ రెడ్డి 97 ఓట్లతో ఘనవిజయం సాధించడం ఎంతో సంతోషమని గ్రామా యువజన సంఘాల నాయకులు పెంటన్నోళ్ల దేవకుమార్, పిరంపల్లి రాజు పేర్కొన్నారు. గత 20 సంవత్సరాల క్రితం ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించిన గ్రామంలోని డ్రైనేజీ, సిసి రోడ్లు, మంచినీటి సమస్య, వీధిలైట్లు, పాఠశాల భవనాలు వీటన్నింటికి పూర్తి చేసిన ఘనత శేఖర్ రెడ్డి అని అన్నారు. ఈసారి మళ్లీ ఆరవ వాడు అభ్యర్థిగా గెలుపొందించిన గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామంలోని ఉన్న సమస్యలన్నీ గత పది సంవత్సరాల నుండి గ్రామంలో సమస్యలు ఎక్కడ సమస్యలు అక్కడ ఉన్న వాటిని పూర్తిగా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ఉన్న పాఠశాలలో విద్యార్థులు లేక అయోమయంగా పాఠశాల నడుస్తున్న సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామం అభివృద్ధి కొరకు విద్య వైద్య వీటన్నిటికీ పూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తానని శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# లక్ష్మారెడ్డి గూడ సర్పంచ్‌గా నారగూడెం దివ్య గోవర్ధన్

## పూలమాల శాలువాతో సన్మానించిన మిత్రబృందం



**శంకర్ పల్లి, డిసెంబర్ 16(జనం సాక్షి)** మండలంలోని లక్ష్మారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ గా నారగూడెం దివ్య గోవర్ధన్ విజయం సాధించిన సందర్భంగా మంగళవారం తన మిత్రులు వెంకటేశం, కుమార్ సర్పంచ్ దివ్య గోవర్ధన్ లను సాలువ మరియు పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, నరేందర్,శ్రీనివాస్ ఉన్నారు.

# ఘనంగా శకటోత్సవం



కేశంపేట, డిసెంబర్ 16 (జనం సాక్షి ) : మండల పరిధిలోని వేముల నర్వ గ్రామపంచాయతీ నంబయ్య గుట్టపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం శకటోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, రైతులు తమ వాహనాలను ముస్తాబు చేసి ఆలయం చుట్టూ తిప్పారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేణుగోపాల స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శకటోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేణుగోపాల స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్తులందరూ ఆలయ కమిటీని ఏర్పాటు చేసుకొని దేవాలయ అభివృద్ధి కోసం ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి , గ్రామ సర్పంచ్ పల్లెమోని సువర్ణ చిన్న నరసింహ, వివిధ గ్రామాల నూతన సర్పంచులు లంకాల సురేష్ రెడ్డి , బీస కవితా కరుణాకర్ రెడ్డి , కొట్టం నరేందర్ రెడ్డి, ఎదిరే నాగేశ్వర్, కాట్రవత్ చప్లి భాస్కర్ నాయక్, మామిడిపల్లి భాస్కర్, సుజాత హనుమంతు నాయక్, మాజీ సర్పంచ్ మంజుల మల్లేష్, నాయకులు వై. గిరి యాదవ్, సంగేమ్ ఇబ్రహీం, రూప్లా నాయక్, వై. శ్రీనివాస్ యాదవ్, గుండె గళ్ళ అంజయ్య, వెంకటేష్, కిషన్ నాయక్, చిర్ర శ్రీను, మనోహర్ గౌడ్, ఆవ రాఘవేందర్, ఆనంద్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# మేడ్చల్ జిల్లా పీహెచ్‌సీల్లో ప్రత్యేక వైద్య సేవలు

- సాధారణ సేవలతోపాటు కేంద్రాల్లో ప్రత్యేక వైద్య సేవలు.
- జిల్లాలో 38 పీహెచ్సీలు, 70 పల్లె, 112 బస్తీ దవాఖానాల్లో దశలవారీగా 6 సేవలు
- ప్రజలకు ప్రయోజనకరంగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్
- ఫస్ట్ విడతలో 67 ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక సేవలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ దవాఖానాల్లో (ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్) ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలతోపాటు మరిన్ని సేవ లను ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకుం టోంది. ఇందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమా లను సైతం నిర్వహించారు. వాటిని సమీప వైద్య విధాన పరిషత్ ఆసుపత్రితో అనుసంధానం చేసేం దుకు కసరత్తు చేస్తున్నారు.

**వైద్యులకు ముగిసిన శిక్షణ ..**
మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా పరిధిలోని 103 ఆరోగ్య ఉప కేంద్రాల లోని 70 కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చారు. కొత్తగా 112 బస్తీ దవాఖానాలను పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ప్రజలకు వైద్యం సేవలు లక్ష్యంగా వాటిలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన వైద్యుడితోపాటు స్టాఫ్ నర్సును నియమించి వాటికి కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్లు నామక రణం చేసింది. ఆయా ఆసుపత్రుల్లో మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ, అంటువ్యాధుల నియంత్రణ, సాధారణ వ్యాధులకు చికిత్స అందిస్తూ... అసంక్రమిత వ్యాధుల వారిన పడిన వారికి మాత్రలు అంద జేస్తోంది. ఇక్కడ అందుబాటులో లేని వైద్య సేవ లకు సమీప జిల్లా కేంద్ర ఆసుపత్రి, ఏరియా, సీఎం సీలకు తరలించి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

**-దశల వారీగా అమల్లోకి..**
జిల్లాలోని 38 పీహెచ్సీలు, 112 బస్తీ, 70 పల్లె మొత్తంగా 220(ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మం దిర్) దవాఖానాల్లో ప్రజలకు ప్రస్తుతం అందు తున్న వైద్య సేవలకు అదనంగా కంటిచూపు, ముక్కు, గొంతు, చెవి, దంత సమస్యలు, మానసిక సమస్యలు, ఎలర్జీ వంటి ఇతర అంశాలను చేర్చి వీటితో బాధపడే వారికి తగిన చికిత్స అందించను న్నారు. దీనికి సంబంధించి గతంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారులు, సిబ్బందికి నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మొదటి దశలో ప్రస్తుతమున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్లో మూడో వంతు అంటే 67 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె,బస్తీ దవాఖా నాల్లో ప్రత్యేకమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వానికి కూడా ప్రతి పాదనలు పంపారు. అలాగే మిగతా 158 పీహె చీసీలు, బస్తీ,పల్లె దవాఖానాల్లో కూడా మరో రెం డు. విడతల్లో ప్రత్యేక సేవలను విస్తరింపజేయడం తోపాటు.... ప్రాథమిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు అనుసంధానం చేస్తారు.
ప్రజలకు వైద్యసేవల విషయంలో వైద్య విధాన పరిషత్ వైద్యులు తోడ్పాటును అందించటంతో పాటు ప్రతి నెలలో రెండు రోజులు ఆయా ఆసుపత్రులను సందర్శించి గుర్తించిన రోగులకు వైద్య చికిత్స అందేలా చూస్తారు. అవసరమైన వారిని సమీప జిల్లా ఆసుపత్రి, వైద్య విధాన పరిషత్ ఆసు పత్రికి పంపిస్తారు.

**జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రులు.**
జిల్లాలో మల్కాజిగిరి జిల్లా ఆసుపత్రి(డీహెచ్) తో సహా 4 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 38 పీహెచ్సీలు ,112బస్తీ దవాఖానాలు, 103 ఆర్యోగ ఉపకేంద్రాలు (ఇందులో 70 వల్లె దవాఖానాలు) ఉన్నాయి.

**ప్రజలకు పెరుగనున్న వైద్య సేవలు.**
**డాక్టర్. ఉమ్మగౌరి, డిఎంహెచ్ ఓ, మేడ్చల్ జిల్లా.**
ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్లలో వైద్య సేవలు విస్త రించడంతో బస్తీ, పల్లె ప్రజలకు వైద్యం మెరుగవు తోంది. ప్రత్యేక వైద్య సేవల్లో భాగంగా ప్రజలకు ఆరుకు పైగా సేవలు అందుబా టులోకి వస్తాయి. వైద్యశాఖ పర్యవేక్షణ కూడా ఉంటోంది. మూడు విడతల్లో ప్రత్యేక వైద్య సేవలు విస్తరిస్తాం.

**మేడ్చల్ జిల్లా డిఎంహెచ్ ఓ డాక్టర్ ఉమా గౌరీ**




# మహిళలూ జాగ్రత్త..

## 'రొమ్ము' ఆరోగ్యంపై ప్లాస్టిక్, కాలుష్య ప్రభావం

**అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ బ్రెస్ట్, జనరల్ సర్జన్ డాక్టర్ వీ గీతిక**

**హైదరాబాద్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :**
'రొమ్ము' ఆరోగ్యంపై ప్లాస్టిక్, కాలుష్య ప్రభావం అధికంగా ఉంటుందని అపోలో క్రెడిల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) కన్సల్టెంట్ బ్రెస్ట్, జనరల్ సర్జన్ డాక్టర్ వీ గీతిక తెలిపారు. మహిళలు జాగ్రత్తగా ఉండాలని, రొమ్ము ఆరోగ్యం కోసం రెగ్యులర్ చెక్‌అప్స్ చేసుకుంటే సరిపోదన్నారు. మన జీవితంలో ఉపయోగించే వస్తువుల్లో దాగి ఉన్న ముప్పును అర్థం చేసుకోవడం కూడా ముఖ్యమన్నారు. మనం ఉపయోగించే ప్లాస్టిక్, మనం పీల్చుకునే గాలి, మనం చర్మానికి రాసుకునే కాస్మెటిక్స్ ఇవన్నీ మన హార్మోన్ వ్యవస్థపై నిశ్శబ్దంగా ప్రభావం చూపుతాయన్నారు. ఇది కాలక్రమేణా రొమ్ము ఆరోగ్యానికి హానికరంగా మారవచ్చన్నారు. బీపీఏ, థాలేట్‌ల వంటి రసాయనాలు ప్లాస్టిక్ బాటిళ్లు, ఫుడ్ ప్యాకేజింగ్, కాస్మెటిక్స్, లోషన్లు, పర్ఫ్యూమ్స్‌లో కనిపిస్తాయన్నారు. ఇవి ఎండోక్రైన్ డిస్రప్టర్స్ (హార్మోన్లను చెరిపే రసాయనాలు) అన్నారు. శరీరంలోని సహజ ఎస్ట్రోజెన్ వంటి హార్మోన్లను అనుకరించగలవన్నారు. వీటి పని తీరును అడ్డుకోగలవన్నారు. ప్రయోగశాల అధ్యయనాల ప్రకారం.. ఈ రసాయనాలు రొమ్ము కణాల వృద్ధిని మార్చగలవన్నారు. అందువల్ల ఇవి దీర్ఘకాలంలో రొమ్ము ఆరోగ్యంపై, ముఖ్యంగా క్యాన్సర్ ప్రమాదంపై ప్రభావం చూపవచ్చని పరిశోధకులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. మనుషులపై జరిగిన పరిశోధనలలో ఇంకా స్పష్టమైన నిర్ణయానికి రాలేదన్నారు. భారతదేశంలో జరిగిన ఒక అధ్యయనంలో రొమ్ము క్యాన్సర్ ఉన్న మహిళల్లో ఫ్థాలేట్స్ స్థాయులు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన పరిశోధనలు మాత్రం ఈ నమూనాను చూపలేదన్నారు. అందుకే నిపుణుల అభిప్రాయం ప్రకారం.. దీర్ఘకాలిక పరిశోధనలు అవసరమన్నారు. ఇప్పటికిప్పుడు అవసరం లేని రసాయనాల ప్రభావాన్ని తగ్గించడం మంచిదన్నారు. ప్రతి రోజూ తీసుకునే చిన్న చిన్న నిర్ణయాలు మనల్ని రక్షించగలవన్నారు. ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారం వేడి చేయవద్దన్నారు. సాధ్యమైనంత వరకు గాజు, స్టెయిన్‌లెస్ స్టీల్ ఉపయోగించాలని తెలిపారు. సుగంధాలు లేని లేదా క్లీన్ పర్సనల్ కేర్ ఉత్పత్తులను ఎంచుకోవాలన్నారు. ప్లాస్టిక్, రసాయన కాలుష్యాన్ని తగ్గించే పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ చిన్న చిన్న మార్పులు దీర్ఘకాలంలో రొమ్ము ఆరోగ్యానికి రక్షణగా మారవచ్చన్నారు.
వాయు కాలుష్యం కూడా రొమ్ము ఆరోగ్యంపై ఒక సమస్యగా కనిపిస్తోందన్నారు. దీర్ఘకాలంగా వాహన కాలుష్యం, పీఎం 2.5 (వాహనాలు, పరిశ్రమల నుంచి వెలువడే సూక్ష్మ ధూళి) లాంటి కాలుష్యాలకు గురి కావడం, రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని కొద్దిగా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయని తెలిపారు. ఈ కాలుష్యం శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ కలిగించి, కాలక్రమేణా రొమ్ము కణాలను దెబ్బతీయవచ్చని పేర్కొన్నారు. అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్) చేసిన తాజా అధ్యయనం ప్రకారం.. పీఎం2.5 స్థాయులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మహిళల్లో హార్మోన్‌కు సంబంధించిన కొన్ని రకాల రొమ్ము క్యాన్సర్లు అధికంగా కనిపించాయని తెలిపారు. ఈ ప్రభావాన్ని నిర్ధారించడానికి ఇంకా మరిన్ని ఆధారాలు అవసరమని శాస్త్రవేత్తలు చెబుతున్నారని పేర్కొన్నారు. పర్యావరణ విష పదార్థాలు, రొమ్ము ఆరోగ్యం మధ్య ఉన్న సంబంధాన్ని అధ్యయనం చేస్తున్నా.. ఒక విషయం మాత్రం స్పష్టమన్నారు. నివారణ కేవలం మందులతో జరగదన్నారు. శుద్ధమైన గాలి, సురక్షిత ఉత్పత్తులు, ఆరోగ్యకర జీవనశైలి రొమ్ము ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, ఆరోగ్యకర ప్రపంచాన్ని నిర్మించడానికి దోహదపడనుందని తెలిపారు.



# లెక్చరర్స్ కాలనీ డివిజనకు బదులుగా బాగ్ హయత్ నగర్ డివిజన్ గా ప్రకటించాలి



**హయత్ నగర్, డిసెంబర్ 16 (జనం సాక్షి)** 450 సంవత్సరాల చరిత్ర కలిగిన బాగ్ హయత్ నగర్ డివిజన్ గా ప్రకటించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఆఫీసులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డెస్కులో నూతనంగా ఏర్పాటు చేసిన లెక్చరర్స్ కాలనీ డివిజన్ కు బదులుగా బాగ్ హయత్ నగర్ డివిజన్ గా ప్రకటించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పారంద స్వామి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన హయత్ నగర్ తాలూకాగా, పంచాయతీ సమితిగా, మండలం గా కొన్ని వందల గ్రామాలకు సేవలు అందించిన ఘనత హయత్ నగర్ కు ఉన్నది. హయాత్ బక్షి బేగం చారిత్మాత్మక కట్టడాలను, హయత్ బక్షి బేగం దర్గా, పెద్ద మసీదు, చిన్న మసీదు, హత్తి బౌడి లను నిర్మించారు. వీటిని ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు, సందర్శించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇంకా అనేకమైన కట్టడాలు నిర్మించడం జరిగిందని, ఇట్టి కట్టడాలు ఇప్పటికే చెక్కు చెదరలేదు, చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నమే అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చారిత్మాత్మక చరిత్ర కలిగిన బాగ్ హయత్ నగర్ ను డివిజనగా ప్రకటించాలని జోనల్ కమిషనర్ ను హయత్ నగర్ గ్రామ ప్రజల తరఫున కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎర్ర రవీందర్, కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ మాజీ డివిజన్ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జి సాయి, హయత్ నగర్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుకునేందుకు యువత ముందుకు రావాలి

## హిందూ ధర్మాన్ని కాపాడేందుకు తన వంతు సాయాశక్తుల కృషి దేవనూర్ గ్రామ యువకుడు ఎల్. ప్రకాష్

**తాండూరు డిసెంబర్ 16(జనంసాక్షి) :**



మన హైందవ సనాతన ధర్మాన్ని కాపాడు కునేందుకు యువత ముందుకు రావాలని యాలాల మండలం దేవనూర్ గ్రామానికి చెందిన యువకుడు లింగమంతుల ప్రకా ష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నేటి సమాజంలో హిందు త్వం అనగారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం కోసం నేటి యువత ముందుకు వచ్చి హిందూ సంప్రదాయా లను అలవర్చుకోవాలని సూచించారు. హిందూ సాంప్రదాయం ప్రకారం ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను పూజించాలని గురువులను గౌరవించాలని కోరారు. అదేవిధంగా మన హిందూ సాంప్రదాయం ప్రకారం ప్రతి ఒక్కరు బొట్టును ధరించాలని వేడుకున్నారు. మన సంస్కృతి సాంప్రదాయ పట్ల మక్కువ చూపాలన్నారు.